క్లుప్తంగా

రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌గా జ్యోతిక రెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న జ్యోతిక రెడ్డి

జంగారెడ్డిగూడెం: ఆంధ్రప్రదేశ్ రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌గా మండలంలోని గుర్వాయిగూడేనికి చెందిన దల్లి జ్యోతిక రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత బీసీ కార్పొరేషన్ కో–ఆర్డినేటర్ ప్రవీణ్, రెడ్డిక చైర్మన్ దుక్కా లోకేశ్వరరావు సమక్షంలో ఆమె డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెడ్డిక డైరెక్టర్ రాంబాబు, రెడ్డిక నాయకులు దల్లి రామాంజనేయరెడ్డి, నిమ్మల గురునాథ్‌రెడ్డి, చిల్ల దుర్గారెడ్డి, బడి దుర్గారావు, బూస బాల భాస్కర్‌రెడ్డి, వేముల బాల గుర్రయ్య, కొవ్వూరి రామిరెడ్డి, తుపాకుల గురుమూర్తిరెడ్డి, దల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

లక్కవరం సొసైటీ అభివృద్ధికి కృషి

జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరం సొసైటీని లాభాల బాటలో నడిపించేలా కృషి చేస్తామని చైర్మన్ దల్లి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సొసైటీలో సమావేశం నిర్వహించారు. సంఘ సభ్యులు పలు తీర్మానాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. రైతు నేస్తం పథకంలో అర్హత కలిగిన కొత్త సభ్యులకు రూ.25,00,000 వరకు మంజూరుకు డీసీసీబీని కోరేందుకు సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యులు కొదమ మేరీ సరోజిని, ఆరాధ్యుల వెంకట సత్యానారాయణ, ఇన్‌చార్జి కార్యదర్శి బీవీ రత్నాజీరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జంగారెడ్డిగూడెం: చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై జి.జ్యోతిబాస్ తెలిపారు. గత నెల 29న పైడి వెంకట సునీల్ దత్తు (45) పొలాల్లో కలుపుమందు స్ప్రే చేయించినట్లు తెలిపారు. ఆ సమయంలో సునీల్ దత్తు ఊపిరితిత్తుల్లోకి కలుపు మందు వెళ్లినట్లు చెప్పారు. దీంతో అనారోగ్యానికి గురికాగా, 31వ తేదీన విజయవాడ ఆసుపత్రికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మంగళవారం అతను మృతిచెందినట్లు తెలిపారు. తల్లి రాజేశ్వరి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

జంగారెడ్డిగూడెం రూరల్: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలను అందుకున్న తహసీల్దార్ స్లీవజోజి, ఎంపీడీవో కె.విజయ్‌ప్రసాద్‌లను సత్కరించారు. జెడ్పీటీసీ బాబ్జి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గోలి ప్రసాద్‌రెడ్డి, యమసాని భాస్కర్‌రెడ్డి, దల్లి బాలు, వేముల బాల గురవయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

కొయ్యలగూడెం: రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న తమ స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు పరింపూడి బాలికల హైస్కూల్ హెచ్‌ఎం ఉమాదేవి మంగళవారం తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏలూరులో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు తమ విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 25 మంది గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిని ప్రశంసిస్తూ కలెక్టర్ పత్రాలను పంపించారని వాటిని విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పోలవరం డివిజన్

9951602915 (పోలవరం)

9505508399 (చింతలపూడి)

Office mail : tpgadvt@gmail.com

రైతన్నకు అండగా 'ఆర్బీకేలు'

- సొంత ఊరిలోనే విస్తృత సేవలు
- విత్తనాలు, ఎరువులు మొదలుకుని యంత్రాలు సైతం పంపిణీ
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



బుట్టాయగూడెం ఆర్బీకేలో యంత్ర పనిముట్లు, ట్రాక్టర్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం (ఫైల్ ఫొటో)



బుట్టాయగూడెం మండలం ముప్పినవారిగూడెంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు (ఫైల్ ఫొటో)

బుట్టాయగూడెం: గ్రామ స్థాయిలోనే రైతులకు సేవలందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) అన్నదాతలకు అండగా నిలుస్తున్నాయి. దళారీ వ్యవస్థ దరి చేరకుండా నేరుగా రైతులకు అన్ని రకాల నాణ్యమైన సేవలు ఆర్బీకేలు అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ఆర్బీకేల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలు దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

రైతు భరోసా కేంద్రాల్లో సేవలు

గతంలో రైతులకు ఏ అవసరం వచ్చినా మండల కేంద్రానికి వచ్చి అక్కడ ఉండే వ్యవసాయాధికారి కార్యాలయంలో సేవలు పొందేవారు. అందుబాటులో అధికారులు లేకుంటే మారుమూల గ్రామాల నుంచి వచ్చిన రైతులు పడిగాపులు పడేవాళ్లు. రైతుల కష్టాలను పాదయాత్రలో దగ్గరగా చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతులకు అండగా నిలిచి గ్రామ స్థాయిలోనే సేవలు అందేలా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో రైతులు తమ సొంత గ్రామాల్లోనే అన్ని సేవలు పొందుతున్నారు. ముఖ్యంగా భూసార పరీక్షలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంది.

ఎరువులు, విత్తనాలు, యంత్రాల పంపిణీ

ఆర్బీకేల ద్వారా సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీలో 90 శాతం సబ్సిడీపై గిరిజనులకు విత్తనాలు, ఎరువులను ఇస్తున్నారు. అలాగే వ్యవసాయ పనిముట్లతో పాటు ట్రాక్టర్‌లు కూడా అందజేస్తున్నారు.

కియోస్కో యంత్రంతో ఎన్నో ప్రయోజనాలు

రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రం ద్వారా రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. రైతులకు కావాల్సిన అన్ని రకాల సబ్సిడీ ఎరువులు, విత్తనాలు 48 గంటల్లోనే నేరుగా అందుతున్నాయి.

ఈ–క్రాప్ బుకింగ్, పంట నష్టపరిహారం

ప్రతి రైతు తాను సాగు చేస్తున్న పంటలకు సంబంధించి ఈ–క్రాప్ బుకింగ్ చేసుకుంటున్నారు. తద్వారా విపత్తులు సంభవించిన సమయంలో పంటకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం నుంచి పరిహారం పొందే అవకాశం ఉంది. అలాగే రైతులకు పంట రుణాలను కూడా అందజేస్తున్నారు.

రైతుల ఖాతాలో రూ.93.33 కోట్లు జమ

పోలవరం నియోజకవర్గం 7 మండలాల పరిధిలోని 107 ఆర్బీకేల్లో 40,570 మంది రైతులు ఉండగా, వీరికి రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం ద్వారా బ్యాంక్ ఖాతాల్లో సుమారు రూ.93.33 కోట్లు జమ చేశారు. అదేవిధంగా 99 మంది రైతులకు రూ.134 లక్షలతో యంత్రాలు, పనిముట్లను పంపిణీ చేశారు. ఇలా అనేక సేవలను ఆర్బీకేల్లో అందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతు భరోసా ఉపయోగపడుతుంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇచ్చిన మాట ప్రకారం నాకు రైతు భరోసా వస్తుంది. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా సొమ్ము పంటల సాగుకు ఎంతగానో ఉపయోగపడుతోంది. – కలగర నాని, రైతు, కొమ్ముగూడెం, బుట్టాయగూడెం మండలం

అన్ని సేవలకూ కృషి చేస్తున్నాం



రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అన్నిసేవలూ అందించేలా కృషి చేస్తున్నాం. కియోస్కో యంత్రాలు రైతులకు ఉపయోగకరంగా ఉన్నాయి. రైతులకు కావాల్సిన అన్ని రకాల సబ్సిడీ ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా కృషి చేస్తున్నాం. – బి.సుమలత, ఏఓ, బుట్టాయగూడెం మండలం

సమన్వయంతో పట్టణాభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

జంగారెడ్డిగూడెం: అధికారులు, కౌన్సిల్ సభ్యులు సమన్వయంతో పనిచేసి జంగారెడ్డిగూడెం పట్టణాభివృద్ధికి కృషి చేయాలని చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులకు ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కౌన్సిలర్‌లు నేట్రు సుబ్బలక్ష్మి, మేకా రమాదేవి, ఏవీ రమణమూర్తి, దొంతు మాధవ మాట్లాడుతూ కాలేజ్ వద్ద డ్రెయిన్‌పై ర్యాంప్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాసుపత్రి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. అయితే చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆ రోడ్డు పనులు చేపట్టేందుకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభిస్తామన్నారు. అలాగే అజెండాలో 4వ అంశమైన 13వ వార్డు రామచంద్రాపురంలో 100 అడుగల రోడ్డును కుదించి 40 అడుగుల రోడ్డు ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టగా పలువురు సభ్యులు నిరాకరించారు. సమావేశంలో వైస్ చైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం, సభ్యులు, మేనేజర్ కేవీ రమణ, ఏఈ సంధ్య, ఆర్‌ఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం



కుక్కునూరులో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కుక్కునూరు: ధర్మ ప్రచార మహోత్సవాల్లో భాగంగా గోకుల తిరుమల పారిజాతగిరి దేవస్థానం, సమరసత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యాన మంగళవారం శ్రీనివాసుని కల్యాణం వైభవంగా నిర్వహించారు. కుక్కునూరు మండల కేంద్రంలోని పాత రామాలయం వద్ద జరిగిన ఈ కల్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు. జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి దేవస్థానం ఈవో మానికల రాంబాబు ఆధ్వర్యాన వేద పండితులు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం అక్షింతలు వితరణ, మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాత రామాలయం కమిటీ సభ్యులు, కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్ పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేసిన సర్పంచ్ రవిబాబు

లింగపాలెం: కలరాయునగూడెంలో రూ.5.7 లక్షలతో చేపట్టనున్న పైప్‌లైన్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ చలగుళ్ల రవిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామంలో రూ.5.7 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడిని జగనన్నకు కానుకగా ఇద్దాం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు పిలుపు



కామవరపుకోటలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కంభం విజయరాజు

కామవరపుకోట: చింతలపూడి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇచ్చేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్యకర్తల మధ్యలో కూర్చున్న చిన్ననాటి స్నేహితుడైన కొండగూడెం గ్రామానికి చెందిన చిరు వ్యాపారి కామా జయరాజును ఆయన గుర్తుపట్టి పలకరించడంతో శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెరిగింది. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేపట్టినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా సంక్షేమ పథకాల అందించారన్నారు. దీంతో బడుగు, బలహీన, వర్గాల పేదలు గతం కంటే సీఎం జగన్ పాలనలో ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నా, మేలు జరగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మిడతా రమేష్‌బాబు, జెడ్పీటీసీ కడిమి రమేష్, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ సాయిన కనకరాజు, రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ చిక్కుల శ్రీను, కామవరపుకోట ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, ఎంపీటీసీలు బోల్లు వెంకట సత్యనారాయణ, మేడంకి పద్మ, పోలిమెట్ల ప్రశాంత్, నానాది సాగర్, తమ్మిశెట్టి సుబ్రమణ్యం, వాసే ఆనంద్, ఎస్‌కే కరిముల్లా పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి పెద్దపీట

జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో మహిళాభివృద్ధికి సీఎం జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. మంగళవారం స్థానిక హోప్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యాన 100 మంది మహిళలకు కుట్టు మిషన్‌లను ఆయన పంపిణీ చేశారు. మహిళలంతా జగనన్నను మళ్లీ గెలిపించాలని కోరారు. మినిస్ట్రీస్ అధినేత గెద్దం జాషువా సేవలను కొనియాడారు. జెడ్పీటీసీ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జి, వైఎస్సార్ సీపీ పామర్రు నియోజకవర్గ పరిశీలకుడు మండవల్లి సోంబాబు, వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, పార్టీ మహిళా విభాగ రాష్ట్ర కార్యదర్శి కాసర తులసీరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు కంచర్ల రవీంద్ర, వైఎస్సార్ సీపీ యువజన విభాగం పట్టణాధ్యక్షుడు కాసర బన్నీ తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆనందమే సీఎం జగన్ లక్ష్యం


- వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ తెల్లం రాజ్యలక్ష్మి



మాట్లాడుతున్న తెల్లం రాజ్యలక్ష్మి

బుట్టాయగూడెం: ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైజమని వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ తెల్లం రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లి సొసైటీ ఆవరణలో ఆసరా చెక్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాజ్యలక్ష్మి హాజరై మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా డ్వాక్రా మహిళలకు ఎటువంటి షూరిటీ లేకుండా బ్యాంక్ రుణాలు ఇప్పించి, వారి ఆర్థిక స్థితి మెరుగుపర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండేలా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన పదవులను మహిళలకే కేటాయించారని అన్నారు. వచ్చే ఎన్నికలకు పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా తనను ఎంపిక చేయడం పట్ల జగనన్నకు రుణపడి ఉంటానని ఆమె చెప్పారు. తన భర్త ఎమ్మెల్యే తెల్లం బాలరాజు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతారని అన్నారు. కాగా మండలంలో 579 మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా ద్వారా నాల్గో విడతలో మంజూరైన రూ.3 కోట్ల 12 లక్షలు నమూనా చెక్‌ను రాజ్యలక్ష్మి అందజేశారు. తొలిత జగదాంబ అమ్మవారు, వల్లీ సుబ్రహ్మణ్య స్వామివారి ఆలయాల్లో రాజ్యలక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విజయ రామరాజు, ఏపీఎం రామారావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, అల్లూరి రత్నాజీరావు, జీలుగుమిల్లి మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, నాయకులు వనమా రామకృష్ణ, బి.ప్రేమ్ కుమార్, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, కక్కిరాల చక్రి, రాము, సూరిశెట్టి ఏసు, ఉప్పల రాంపండు, కొప్పుల సత్యనారాయణ, రవితేజ, టోని, ప్రసాద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు చీప్ ట్రిక్స్ మానుకోవాలి



చింతంపల్లిలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ రామకృష్ణారావు

చింతలపూడి: టీడీపీ నాయకులు చీప్ ట్రిక్స్ మానుకోవాలని మండలంలోని చింతంపల్లి సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు అన్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు పర్యటనలో భాగంగా చింతంపల్లి పంచాయతీ మేడిశెట్టివారి పాలెం గ్రామానికి చెందిన 200 మంది వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు ఎల్లో మీడియాలో వచ్చిందని అన్నారు. దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తమ పంచాయతీ వైఎస్సార్ సీపీకి కంచుకోట అని ఎవరూ పార్టీ మారలేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో గ్రామంలో వైఎస్సార్ సీపీ భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. టీడీపీ కార్యకర్తలకే పసుపు కండువాలు వేసి పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని చెప్పారు. అంతమంది పార్టీలో చేరితే చంద్రబాబుతో కండువాలు వేయించకుండా, గుట్టుచప్పుడు కాకుండా స్థానిక నాయకుల చేత ఎందుకు వేయించారని ప్రశ్నించారు. చంద్రబాబు సభకు జనం కరువ్వడంతో ఇలాంటి కుట్రలు చేసి ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చీప్ పాలిట్రిక్స్ వాడితే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు నాయకత్వంలో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కె.సునీల్ కుమార్ యాదవ్, అసెంబ్లీ అభ్యర్థి కె.విజయరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిఫ్ట్‌గా ఇస్తామని అన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ కంపసాటి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గుమ్మళ్ళ నర్సింహరావు, చందా శేఖర్ పాల్గొన్నారు.

ఆరోగ్య, ఆశా కార్యకర్తల పాత్ర కీలకం

ద్వారకాతిరుమల: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, అంటు వ్యాధుల నిర్మూలనలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాత్ర కీలకమని, సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు సూచించారు. ఆశా డే సందర్భంగా మండలంలోని సీహెచ్ పోతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

నిర్యాణం

మంచితనం, ఉన్నతమైన వ్యక్తిత్వం, మా అందరికీ అపారమైన ఆప్యాయత, అనురాగాలు పంచి, అకస్మాత్తుగా దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో...



జననం : 28-04-1957

మరణం : 29-01-2024

కీ॥శే॥ శ్రీ గనిశెట్టి చంద్రశేఖర్ గారు

Chairman

GM Electrical Systems India Pvt.Ltd.

Ex. President, COOPERATIVE BANK

Ex. National Director, IFFCO

తేదీ : 29-01-2024 అనగా సోమవారం స్వర్గస్తులైనారు.

కావున తేదీ : 08-02-2024 అనగా గురువారం నాడు పెద్దకార్యం, మా స్వగృహమునందు, కాళ్ల గ్రామం లో జరుపబడును అని తెలియజేయడమైనది.

శోకతప్త హృదయాలతో...

కుటుంబ సభ్యులు – బంధుమిత్రులు

సెల్ : 76708 37527, 92480 91087.